


- ముప్పా శ్రీనివాస్

కవ్వించే వయసులో
తుళ్లిపడే మనసుతో
తను ప్రేమించిన
వంశీకృష్ణకు ఈ డాబామీదే
కూర్చుని కూనిరాగాలు
తీస్తూ ప్రేమలేఖలు
రాసిందామె!
చివరికేమైంది?
అటు అతను,
ఇటు భర్తా మధ్య
ఆ యువతి?



# ప్రేమకు గుడ్ బై

ఆ రోజు వనమాలికి పెళ్ళి చూపులు!

పెళ్ళిచూపులు కదాని ఓ అంగుళం మందాన మేకప్ ప్యాడ్ ముఖానికి పట్టించి ఫ్యాషన్ పేరేడ్ కెళ్తున్నట్లు కొత్తపట్టుచీర కట్టుకుని మెరుపుతీగలా తయారవ్వడం ఆమెకస్సలు ఇష్టం వుండదు. అందుకనే యూజువల్‌గా క్యాజువల్‌గానే తయారయ్యింది. ఆ మధ్యేదో ఫంక్షన్‌కెళ్తూ కట్టుకుని వచ్చివిప్పేసి హ్యాంగర్‌కు తగిలించిన గద్వాల్ ప్లెష్ కలర్ శారీనే కట్టుకుంది.

అలాగని వనమాలి మెరుపుతీగలా వుండదు కానీ ఆమెను చూడగానే ఎవరికైనా మనసులో ఓ మెరుపు మెరుస్తుంది. గులాబీ పువ్వు అందంవేరు. మల్లెపూవు అందంవేరు. దేని అందం దానిదే. కానీ వనమాలి అందం మల్లెపూవులా నిర్మలమైనది.

ప్రతి ఆడపిల్ల జీవితంలో పెళ్ళిచూపులు ఓ అద్భుతమైన ఎపిసోడ్!అన్నీ కుదిరి అర్ధాంగిగా మారితే అదో తీపి జ్ఞాపకమౌతుంది. లేకుంటే చేదుగుర్తుగా మిగిలిపోతుంది.

'అతనెలా వుంటాడో... పెళ్ళిచూపులకొచ్చేవాడ్ని పెళ్ళికొడుకూ అని అనొచ్చా...ఏమో!!' తనలో తానే నవ్వుకుంది వనమాలి.

సరిగ్గా ఆమె ఎదురుగా నిలబడి నవ్వుతున్నప్పుడే ఆ ఇంటి గుమ్మం ముందు కారాగింది. కారులో కూర్చుని విండోలోంచే ఆ నగుమోమును కనగలిగిన విశ్వప్రియతమ్ మనసులో మెరు పే. మెరిసింది.

'అనొచ్చోలేదో తెలీదుగానీ అచ్చు పెళ్ళికొడుకులానే తయ్యారై వచ్చాడు' అనుకుంటూ అతనికి గోల్డ్‌స్పాట్ అందించింది వనమాలి. అదందుకుంటూ 'చార్మింగ్ డార్లింగ్ ఆఫ్ ది మిలియన్స్' అనుకున్నాడు విశ్వప్రియతమ్ ఆమెకేసి అలాగే చూస్తూ.

'మీ పేరు?, మీ వయస్సు?, మీ ఎత్తెంత?, మీకు పాటలొచ్చా, ఆటలొచ్చా?, ఏదీ ఓసారి గెంతి చూపించండి?, ఓసారి కూని రాగం ఆలపించి మమ్మల్ని మరిపించండి?' – లాంటి రొటీన్ ఫార్మాట్ ప్రశ్నలు విశ్వప్రియతమ్ వేయలేదు కానీ ఏదో చిన్నగా వాళ్ళనాన్నగారి చెవిలో గొణిగాడు.

దాంతో వాళ్ళ నాన్నగారు వనమాలి తండ్రినడిగారు "మా అబ్బాయి మీ అమ్మాయితో ప్రైవేట్‌గా మాట్లాడాలనుకుంటున్నాడు మీకు అభ్యంతరం లేకపోతే?!"

ఆడపిల్లలకూ ఓ వ్యక్తిత్వం వుంటుందని ప్రగాఢంగా నమ్మే వనమాలి తండ్రి కూతురివైపు చూశారు ఆమె అంగీకారం కోసం. ఆమె కళ్ళతోనే తన అంగీకారం తెలియజేస్తూ పైకి లేచింది.

వాళ్ళకోసం తాతమ్మావాళ్ళంతా లేచి బయటకు వెళ్ళడం కన్నా ప్రయివేట్‌గా మాట్లాడుకోవాలనుకున్నా తామే లేచి బయటకు వెళ్ళడమే పద్ధతిగా వుంటుందని తలచి చిన్నగా బయటకొచ్చి డాబా మీదకు దారితీసింది. ఆమె భావనను ఇట్టే అర్థం చేసుకున్నవాడిలా అతనూ పైకిలేచి ఆమెను అనుసరించాడు.

సాయంకాలం మబ్బుల్తో వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా వుంది. ఆ డాబా ఆమెకు చాలా ఇష్టం. ఆమె ఎక్కువగా ప్రేమించేది ఆ డాబానే. ఆ డాబా మీదనుంచి ఆకాశంలోని అందమైన మబ్బుల్ని చూడొచ్చు. నక్షత్రాల్ని చూడొచ్చు. తన ముఖారవిందాన్ని చూసి ఈర్ష్యపడే చంద్రుడ్ని చూడొచ్చు. సంతోషం ఎక్కువైతే ఏకాంతంగా కూనిరాగాలు తీసుకోవచ్చు. దుఃఖం ముంచుకొస్తే తనివితీరా ఒంటరిగా ఏడవొచ్చు.

కవ్వించే వయస్సులో తుళ్ళిపడే మనస్సుతో తను ప్రేమించిన వంశీకృష్ణకు ఈ డాబామీదే కూర్చొని కూనిరాగాలు తీస్తూ ప్రేమలేఖలు రాసింది. చివరకు వంశీకృష్ణ నిజస్వరూపం తెలిశాక తనెంత మోసపోయిందో అర్థమయ్యాక కన్నీటి పర్యంతం కుమిలిపోయింది కూడా ఈ డాబా మీదే. అందుకే వనమాలికి ఆ డాబా అంటే అంతిష్టం.

"చూడండీ వనమాలి గారూ! నా పేరు మీకీపాటికి తెలిసిపోయేవుంటుంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఓన్‌ప్రాక్టీస్ పెట్టుకున్నాను. చిదంబరం గారి పుణ్యమా అని ఇన్‌కమ్‌టాక్స్ గండం నుంచి ఒక్క వంద రూపాయల తేడాతో తప్పించుకున్నంత సంవత్సర ఆదాయంనాది. సిటీలో లగ్జరీలైఫే లీడ్ చేయొచ్చనుకుంటాను నా సంపాదనతో. ఇక నా వయస్సు విషయానికొస్తే మీ అమ్మ నవమాసాలు మోసి మిమ్మల్ని ఈ సృష్టి బాహ్యం కి ఆహ్మానించిన రోజునే సరిగ్గా నా చేత మా నాన్న అక్షరాభ్యాసం చేయించారు. ఇక ఎత్తుగురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదనుకుంటాను. అయినా ఓ మాటనుకుందాం దీని గురించి కూడా. చూశారా... నా మాటలకు మీరలా నవ్వుతుంటే చొట్టలు బడ్డ మీ అందమైన ముఖాన్ని కళ్ళతో కాక నా హృదయంతో చూసేంత ఎత్తుగా వున్నాను" అంటూ ఎంతో జోవియల్‌గా చెప్పకుపోతున్నాడు విశ్వప్రియతమ్ తవ బయోడేటా.

అందంగా వుండటం వేరు. అందంగా మాట్లాడటం వేరు. ఈ రెండూ ఒకరిలోనే వుండటం చాలా అరుదు. అలా అరుదైన వాళ్ళలో విశ్వప్రియతమ్ మొదటివాడు.

అతని మాటలు ఆసాంతం విన్నాక నవ్వుతూనే అడిగింది వనమాలి – "అంటే ఆడవాళ్ళకన్నా మగవాళ్ళే ఎక్కువ అనే వ్యత్యాసం మీ మాటల్లో ప్రొజెక్ట్ అవుతోంది"

"మీరలా అర్థం చేసుకుంటే అర్జెంటుగా నన్ను క్షమించేయండి మిస్ వవమాలీ! సాధారణంగా ప్రతీ ఆడపిల్లా తనని పెళ్ళిచేసుకునే భర్త తనకన్నా గొప్పవాడై వుండాలని కోరుకోవడం సహజమేకదా! నేనంత గొప్పవాడ్ని కాకపోయినా మీకు భర్తగా అర్హత వున్నవాడ్నేనని చెప్పాలనుకోవడమే నా ఉద్దేశ్యం" అన్నాడు విశ్వప్రియతమ్ ఎంతో గాంభీర్యంగా.

వెంటనే నొచ్చుకుంది వనమాలి. అలా అడగకుండా వుండాల్సింది అని మధనపడింది. అదే విషయం అతనితో చెప్పబోతుంటే ఇంతలో అతనే అడిగాడు "మిస్ వనమాలీ! మీ బయోడేటా వినే అదృష్టం కలుగజేస్తారా అభ్యంతరం లేకపోతే?!"

ఆమె ఎంతో ఆశ్చర్యపోయింది. నిజానికి అతనిలో ఆ డిగ్నిటీ, ఆ పొలైట్‌నెస్, ఆ సెన్సాఫ్ హ్యూమర్, ఆ జోవియల్ నేచర్! ఆలోచిస్తే పెళ్ళి చూపుల్లా లేదు చాన్నాళ్ళనుంచీ పరిచయం వున్న స్నేహితుడ్ని ఇంటికి టీకి ఆహ్వానించినట్లేవుంది.

"నా పేరు ప్రత్యేకించి చెప్పక్కర్లేదనుకుంటాను. ఎందుకంటే ఇప్పటికి మీరు సరిగ్గా మూడుసార్లు ముచ్చటగా నాపేరుని వాడారు. ఓ వేళ వచ్చే ఏడాది అప్పటివరకూ వుంటే చిదంబరం గారు మనసు మార్చుకుని మీకు మళ్ళీ ఇన్‌కమ్ టాక్స్ గండం కల్పిస్తే ఆ గండం నుంచి తప్పించుకోవడానికి ఎన్నో మార్గాలు మంచినీటి ప్రాయంగా చెప్పగలిగే విజ్ఞానాన్ని నా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ నాకు ప్రసాదించింది. యం.కామ్. తర్వాత కామ్‌గా కూర్చోలేక కాలక్షేపం కోసం కంప్యూటర్‌లో సర్టిఫికేట్ కోర్స్



## నైటీకే పీఛే క్యాహై!

గుండెలమీద చేతులేసుకుని ధైర్యంగా "నా అందం ఇది. ఎవరైనా పందెం వేయగలరా నాతో" అంటున్న ఈ జవ్వని పేరు జిలియన్ అండర్సన్. హాలీవుడ్ హాట్‌కేక్. జనవరి 19న బెవర్లీ హిల్స్‌లో జరిగిన గోల్డెన్ గ్లోబ్ అవార్డు ఫంక్షన్‌లో 'గుండీలు తీసిన బంటు'లా పార్టీలో నానా బీభత్సం చేసింది ఈవిడ. టామ్ క్రూయిస్, డస్టిన్ హాఫ్‌మెన్, బ్రూస్ విల్లీస్, డెమీమూర్, బ్రూక్‌షీల్డ్స్, మెల్ గిబ్సన్ వంటి మహామహులు పాల్గొన్న ఈ అవార్డ్ నైట్‌లో డబ్బు మంచినీళ్ళ ప్రాయంలా ఖర్చుపెట్టారు. ఆ సందర్భంగా ఇచ్చిన డిన్నర్‌లో అమ్మడు అండర్సన్ చేసిన వక్షోజ ప్రదర్శనా ప్రహసనం సంచలనం సృష్టించింది.

చేశాను. ఇక అలాగే వచ్చిన ఆదాయంతో లగ్జరీగా గడిపేకన్నా కాస్త ముందు చూపుతో యాంగ్జిలరీ బేలన్స్‌గా పొదుపు చేసుకోవడం ఉత్తమం అని నమ్ముతాను. మీరు టెన్త్ పబ్లిక్ పరీక్షలు, నేను సెవెన్త్ కామన్ పరీక్షలు ఒకేసారి రాశామని మీ మాటల ద్వారానే అర్థమైంది. జీవితంలో నాకు స్థానమిచ్చే భర్తముందు హృదయంలో స్థానం కల్పించాలి నాకు అని కలలు కన్నదాన్నవడంతో నా ఎత్తు సరిగ్గా మీ హృదయ స్థానం వరకే వుండటం నా అదృష్టంగా భావిస్తాను" చెప్పింది వనమాలి అతన్ని మించిన భావుకత నిండిన గొంతుతో.

ఆమె మాటలకు అతను మరింత ముచ్చటపడ్డాడు. అందుకే చెప్పాడు "నాకు మీరు బాగా నచ్చారు వనమాలీ! నేను ఎలాంటమ్మాయినైతే పెళ్ళి చేసుకోవాలని మొదటి మొటిమ నా ముఖం మీద కవాతు చేసినప్పట్నుంచీ కలలు కన్నానో అచ్చు మీరు అలానే వున్నారు. మీ అభిప్రాయం కూడా చెబితే...?" అంటూ ఆగిపోయాడు ఆమెవైపు చూస్తూ.

వనమాలి పిట్టగోడకానుకుని చేతులు కట్టుకుని ఆకాశంకేసి చూడసాగింది. కల్మషంలేని స్వచ్ఛతకు ప్రతీకైన నిర్మలాకాశాన్ని చూస్తుంటే ఎదురుగా నిల్చొని తనతో మాట్లాడుతున్న విశ్వప్రియతమ్ మనసుని బైనాక్యులర్స్‌తో చూస్తున్నట్లనిపించింది.

అలా అనిపించగానే ఆమెకు అతని మీద ఎక్కడలేని గౌరవం, అభిమానం, మంచి అభిప్రాయం ఇంకా ఇంకా అప్పుడప్పుడే విచ్చుకుంటున్న మొగ్గలాంటి ప్రేమ ఏర్పడసాగాయి. వీటిని మించి ఏదో గొప్ప ఆకర్షణ, మరేదో అమాయకత్వం అతనిలో ప్రస్ఫుటంగా అగుపిస్తుంటే ఆమె మనసు యథాలాపంగానే అతనికి క్షణ క్షణం బందీ అయిపోతోంది.

అందుకే అతన్ని మోసం చేయడం ఆమెకిష్టం లేదు. ఎలాగైనా ఆ విషయం చెప్పేయాలనుకుంది విశ్వప్రియతమ్‌కు. అందుకే ఆలోచించింది చెప్పాలా వద్దా అని. చెప్పకపోతే పెళ్ళయ్యాక తన కాన్షస్ వప్పుకోదు. 'మోసం చేశానా ఇంత మంచి మనిషి నన్న' గిల్టీనెస్‌తో చిత్రవధ పడాల్సొస్తుంది. అందుకే ఇప్పుడే చెప్పేస్తే...చెప్పాక విని అప్పుడు కూడా అతను అంగీకారం తెలిపితే ఇక తనకే బాధా వుండదు. ఇంతలోనే చెప్పొద్దన్న మరో ఆలోచన. ఓవేళ అంతా విన్నాక అతను రాద్ధాంతం చేస్తే!?

అలాగే ఆకాశంకేసి చూస్తుండిపోయింది. మేఘాలు చిన్నగా కదులుతూ పోతున్నాయి. పాసింగ్ క్లౌడ్స్! సరిగ్గా అలాంటి పాసింగ్ క్లౌడ్స్ లాంటి పరిచయమే వంశీకృష్ణ!

టైమ్‌పాస్ కోసం కంప్యూటర్ కోర్సులో చేరిన రోజులవి. తన ఫ్రెండ్సంతా చేరుతుంటే వాళ్ళతోపాటు తనూ వెళ్ళి జాయినయింది. జాయినైన ప్రతీ స్టూడెంట్‌కిచ్చే ఓ అందమైన ఫైలూ, ఓ పెన్నూ, ఓ స్క్రిబ్లింగ్ ప్యాడూ వనమాలికి కూడా ఇచ్చారు ఆ ఇన్‌స్టిట్యూట్ వాళ్ళు.

వనమాలి ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్తూవెళ్తూ అనుకోకుండా ఓ రోజు హ్యాండ్‌బ్యాగ్ పారేసుకుంది. మరో రోజు ఆ కంప్యూటర్ ఫైల్ పారేసుకుంది. చివరికారోజు తన మనసే పారేసుకుంది.

వంశీకృష్ణ ఆ ఇన్‌స్టిట్యూట్‌లో ఇన్‌స్ట్రక్టర్! మూసి వున్న పడుచుపిల్ల గుండె తలుపులు ఎలా తెరవాలో అతనికి వెన్నతో పెట్టిన...ఊహూ కంప్యూటర్‌తో పెట్టిన విద్య. ఆ విద్యనే ఉపయోగించి వేరే వాళ్ళందరికీ కంప్యూటర్ పాఠాలు నేర్పించి ఒక్క వనమాలికి మాత్రం ప్రేమ పాఠాలు నేర్పించాడు.

'ది అడ్రస్ ఆఫ్ ట్రూ లవ ఈజ్ కేరాఫ్ వంశీకృష్ణ' అని గుడ్డిగా నమ్మింది. అతనితో పాటు చెట్టపట్టాలేసుకుని అతని వెనకాల బండిమీద కూర్చొని విచ్చలవిడిగా తిరిగింది.

తిరిగీ తిరిగీ అలిసిపోవడంతో అలుపుతీర్చడం కోసం "మన పెళ్ళెప్పుడు వంశీకృష్ణా?" అని ప్రశ్నించింది. దానికి సమాధానంగా అతను హేళనగా నవ్వాడు.

"నా పెళ్ళయితే ఇంకా రెండు మూడేళ్ళ తర్వాతే వుండొచ్చు. మరి నీ పెళ్ళి సంగతి నేనెలా చెప్పగలను?" అన్నాడు ఎంతో విట్టీగా వంశీకృష్ణ

అంతే! ఒక్కసారిగా నిశ్చేష్టురాలైంది వనమాలి సిల్లీగా కాకుండా సీరియస్‌గా చెప్పమంటూ రెట్టిం చింది.

"డబుల్ స్ట్రాంగ్ సీరియస్‌గానే చెప్తున్నాను అయినా నిన్ను పెళ్ళి చేసుకోవాలన్న ఆలోచ నాకేమాత్రం లేదు. చూడు వనమాలీ! మన పరి యాలనేవి జస్ట్‌లైక్ పాసింగ్ క్లౌడ్స్ లాంటివి అం కదిలే మేఘాల్లాంటివన్నమాట. అంతే! నీలాం అందమైన అమ్మాయిలతో స్నేహం చేయడమనే నా అందమైన అలవాటు. దట్సాల్! దానికి నీ ప్రేమ ముసుగు కప్పి పెళ్ళి పంజరంలో బంధి

చాలనుకోవడం అవివేకం. వర్షిస్తూ కరిగేపో మేఘాల మీద ఆశ పెంచుకోవడం నీ అజ్ఞానం అంటూ అతను బై చెప్పేసి వెళ్ళిపోయాడు.

అప్పుడుకానీ అర్థం కాలేదామెకు తనెంత మోస యిందో. ముందు ఎంతగానో కుమిలిపోయిం తర్వాత్తర్వాత అతనికి దూరమైనట్లే అతని జ్ఞా కాలకూ చిన్నగా దూరమవుతున్న తరుణంలో ఇ విశ్వప్రియతమ్ తనని చూడటానికి రావడం అదే ప్రస్తుతం నడుస్తున్న పెళ్ళిచూపుల్లాంటి కా క్రమం నేపథ్యంలో వనమాలి అతనితో డాబా మీ ప్రయివేట్‌గా మాట్లాడుతోంది.

"ఏంటి వున్నట్లుండి ధ్యానముద్రలోకి వెళ్ళి యారు?" అడిగాడు విశ్వప్రియతమ్ ఆమె ము కవళికలు గమనించి.

అప్పుడు కానీ ఈ లోకంలోకి రాలేదు వనమా ఇంకా ఓ నిర్ణయానికి రాలేదామె చెప్పాలా వద్దా చెప్పాలా వద్దా - అదే సందిగ్ధం.

చెప్పమంటోంది ఒరిజినల్ సెల్ఫ్! వద్దంటో సెకండ్ సెల్ఫ్!! అనేకంగా తర్జన భర్జనలు ప పడుతూ చివరకు నోరు తెరిచింది వనమాలి.

"ముఖ్యంగా మీతో ఓ విషయం చెప్పాల్సిన క బాధ్యత నామీదుందిప్పుడు. అది విని కూడా మీ నాతో పెళ్ళికి అభ్యంతరం లేదని తెలిపితే ఇ డిక నాకన్నా ఎక్కువ ఆనందించే వాళ్ళుం ప్రపంచంలో. గాడ్ గిఫ్ట్ అయిన ప్రేమ పేరు

ఓ దుర్మార్గుడు నా లాస్ట్ ఇయర్ డైరీని తెఫ్ట్ చేశాడు. అతనో...!" అంటూ వంశీకృష్ణతో ఓ సంవత్సరం పాటు నడిచిన తన ప్రేమ వ్యవహారాన్ని పూసగుచ్చినట్లు చెప్పింది.

అంతా పూర్తిగా విన్నాడు ఎంతో ఓపిగ్గా విశ్వప్రియతమ్! ఇంతలో బాగా చీకటి పడడంతో వచ్చిన పెద్దమనుషులు కిందనుంచే పెద్దగా పిలవడంతో ఏమీ బదులివ్వకుండానే అతను కిందకి వచ్చేసి కారులో కూర్చున్నాడు. ఆ తర్వాత కారు కదిలి వెళ్ళిపోయింది.

కానీ ఆ రాత్రి మాత్రం వనమాలికి కాళరాత్రే అయింది. అతనేమని నిర్ణయించుకుంటాడు?

ఓ వేళ చెప్పకుండా వుంటే బావుండేదేమో! అయినా చెప్పాల్సినంత పెద్ద తప్పా తాను చేసింది? ఏదేమైనా అలా చెప్పేయడంతో వంశీకృష్ణ జ్ఞాపకాల మురికిని పూర్తిగా కడిగేసుకున్నట్లుగా తోచింది.

ఆ వార్తవిని నిజంగానే ప్రపంచంలో ఆమెకన్నా ఎక్కువ ఆనందంగా వున్నవారు మరొకరు లేరు ఆ సమయాన. ఈ విషయం కన్ఫర్మ్ చేసుకోవడానికి వేరే సర్వేలేమీ చేయక్కర్లేదు.

ముహూర్తాలు పెట్టించేశారు. మూడుముళ్ళు వేయించేశారు. అలా వేయించిన మూడు రోజుల తర్వాత పగలు కాకుండా రాత్రిపూటకు మాత్రమే ఓ మంచి ముహూర్తం చూడమన్నారు. పంచాంగం చూస్తూ పంచెగదీసుక్కట్టుకుంటూ "రాత్రికే దివ్యమైన ముహూర్తం" వుందన్నాడు.

దాంతో ఆ రాత్రే శోభనం ఏర్పాటు చేశారు!

తమ కంచు కంఠాన్ని మోగిస్తూ గలగలా నవ్వుతూ ఇత్తడి చెంబుతో నీళ్ళు ముందే గదిలోపల పెట్టి గది బయట నిల్చొన్న బంగారు బొమ్మ వనమాలి చేతిలో పాలునింపిన వెండి గ్లాసు పెట్టి లోపలకు తోసి తలుపువేసి, ఈ కాలపు పిల్లలకు గడిపెట్టక్కర్లేదనుకున్నారు కాబోలు బయట గడిబిగించలేదు.

వెండిగ్లాసులో పాలు ఖాళీచేసి ఆపై ఆ బంగారు బొమ్మను అమాంతంగా లాక్కుని ఆస్వాదించబోతుంటే అప్పడామె అందికదా "ఏయ్ నిజం చెప్పు గతం విన్నా నా మీద నీకు కోపం రాలేదా" అంటూ డైరెక్ట్‌గా ఏకవచన ప్రయోగంలోకి దిగిపోయింది ఎంతో ఎరోటిక్‌గా!

ముందే వివరించి చెప్పిన "కోపమెందుకొస్తుంది గౌరవం పుట్టుకొస్తుంది కాని. అవును ముందే వివరించి చెప్పిన నీ నిజాయితీ ఎంతో ఆశ్చర్యచకితుడ్నై నీమీద ఇంకా అభిమానాన్ని పెంచుకున్నాను. అయినా తెలిసీ తెలియని టెండర్ ఏజ్‌లో యువతీ యువకులంతా ఇలాగే గుడ్డివాళ్ళవుతారు గుడ్డిగా ప్రేమలో పడతారు. నీదీ అటువంటి గుడ్డి ప్రేమే. పో...పే...గుడ్‌బై టూ యువర్ గుడ్డిప్రేమ. ఇంకెప్పుడూ మన మధ్య మాటల్లో కూడా గుర్తుచేయొద్దు"అంటూ ఆమెను అల్లుకుపోయాడు.

_ అలా విశ్వప్రియతమ్ వనమాలీ ఓ జంటయ్యారు... అందమైన జంట! ఆనందంగా తమ దాంపత్య జ్యోతిని వెయిక్యాండిల్స్ బల్బులా వెలిగించసాగారు.

ఓ వారం తర్వాత వనమాలి ఏమీ తోచక అల్మారాలోని భర్త తాలూకూ పాత ఆల్బమ్ తీసి చూస్తూ చూస్తూ ఉన్నట్టుండి ఓ ఫోటోని చూడగానే అంతే! ఆమె గుండె ఝుల్లుమంది.

భర్త రాగానే అడగాలనుకుంటూ గోడ గడియారం వైపుచూసింది. అతనొచ్చే టైమయింది.

రానేవచ్చాడు విశ్వప్రియతమ్. వచ్చి సోఫాలో ఆమె నానుకుంటూ కూర్చొని ఆమె ఫ్రీజ్ అయిపోయిచూస్తున్న ఆ ఫోటోని చూసి ఆమె అడక్కుండానే చెప్పాడు ఎంతో క్యాజువల్‌గా "యం.సి.ఏలో నా క్లాస్‌మేట్‌లే. లైట్ తీసుకో"


లోలోపల మాత్రం ఇలా అనుకున్నాడు - 'కొంతమంది నిజాల్ని దాచిపెట్టి పరిస్థితుల్ని చక్కబెట్టుకోవాలనుకుంటారు. కానీ వనమాలి మాత్రం నిజాల్ని నిర్భయంగా ముందే బయటపెట్టి పరిస్థితుల్ని చక్కబెట్టుకుంది'

అంతేకదా మరి! ఆమె ముందే చెప్పకపోయినా తన ఎం.సి.ఏ క్లాస్‌మేట్ ద్వారా తర్వాత తెలుసుకునుండేవాడు. అప్పడిక పరిస్థితులెంత భయంకరంగా వుండేయో ఊహకే భయంకరం!


అన్నట్లు అతని ఎం.సి.ఏ క్లాస్‌మేట్ మరెవరో కాదు వంశీకృష్ణ!

## మినీకథ

### 'లంచం'







సుబ్బారావు ఓ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్. సుబ్బారావుకి పెళ్ళీడుకొచ్చిన కూతురు వుంది. ఆమె పేరు మాధవి. కూతురికి పెళ్ళి చేయాలన్న దిగులుతో సుబ్బారావు ఈ మధ్య కొద్దిగా లంచం పుచ్చుకోవారంభించాడు. అతనేమీ పెద్ద ఆశతో ఎక్కువగా లంచం తీసుకోడు. కొద్దిగానే తీసుకుంటాడు. రెండు మూడు వందల వరకూ లంచం తీసుకుంటాడు అంతే! అయితే అదే నెలకు ఆరు వేల దాకా వస్తుందిగా? ఏడాది పుచ్చుకుంటే దాదాపు 75 వేలు రాగలదు. తరువాత తన కూతురి పెళ్ళి అయిపోతుంది. ఆపై స్ట్రిక్ట్ పోలీసు ఆఫీసరుగా మారిపోయి తన కర్తవ్యాన్ని చేసుకోవచ్చు అనుకున్నాడు. ఇప్పటికి నిజాయితీని కొన్నాళ్ళకు వాయిదా వేసియున్నాడు, అంతే! ఎందుకోసం? తన కూతురి పెళ్ళికోసం! ఆమె ఆనందానికోసం!

కానీ సుబ్బారావు కూతురు మాధవికి ఇంకో ప్లాన్ ఉంది. వరకట్నం లేకుండా, పైసా ఖర్చు లేకుండా రిజిస్టర్ మేరేజీ చేసుకోవాలని. అందుకోసం ఆమె ప్రేమించింది ఒకడిని. సుబ్బారావుకు విషయం తెలియవచ్చినప్పుడు సంతోషించలేదతను.

ఎందుకంటే అప్పటికే అతడు సస్పెండ్ అయిపోయాడు. అంతా తన ఖర్మ అనుకున్నాడు అతడు.

అతనికే లంచం ఇచ్చి 'ఎర' చూపించి పట్టుకున్నది విజిలెన్స్. ఇంటిని రైడు చేసి 60 వేలను లాక్కెళ్ళిపోయి చిన్న పేపర్ మీద సంతకం వేశేశాడు గౌరీ ప్రసాదుడు! విజిలెన్స్ ఆఫీసర్!

కూతురి పెళ్ళికోసం కూడబెట్టిన డబ్బు పోయింది. మానం పోయింది, అంతా పోయింది.

'నాన్నా, రేపు నా రిజిస్టర్ మేరేజి, నీవూ రా' అని ఆహ్వానించింది కూతురు మాధవి.

'అల్లుడు ఏం చేస్తున్నాడు?' కోపాన్ని అణచుకుంటూ అడిగాడు తను.

'తెలీదు' అనేసింది ఒక్క మాటతో నిర్లక్ష్యంగా. తను పెళ్ళికి పోడు, రాత్రే ఆ తీర్మానానికి వచ్చేశాడు. మరునటి రోజు సమయం గడుస్తున్న కొద్దీ మనసులో కోరిక ఉదయించ నారంభించింది. వెంటనే లేచి పరుగెత్తాడు రిజిస్ట్రార్ ఆఫీసుకు.

పెళ్ళి అప్పడే ముగిసింది. 'అల్లుడు గారు..' అనబోయిన సుబ్బారావు గొంతు అలాగే నిలబడిపోయింది. అల్లుడు - విజిలేన్స్ గౌరీ ప్రసాద్!

'అల్లుడు గారు నా కూతురి పెళ్ళి ఇలా జరుగుతుందని తెలిసియుంటే నేను లంచం పుచ్చుకొని యుండను'

'మామగారు, మీ ఇంట్లో రైడు జరిపి అరవై వేలను తీసుకుని సంతకం చేసిచ్చాను నేను. హి.... హి.... నేనే వరకట్నానికి రసీదు ఇచ్చిన మొట్టమొదటి అల్లుడు!' అన్నాడు గౌరిప్రసాద్ నవ్వుతూ.

అందరూ గొల్లున నవ్వారు. సుబ్బారావుకు కన్నీరు వచ్చింది - ఆనందంతో

అనఘాదేవి కాళిక